eISBN: 978-81-686924-4-2

# CHAPTER-36
# మాతృభాష తెలుగు పద చరిత్ర

**Mother tongue Telugu word history**

Kotaiah Gajji
Asst professor of Telugu, MKR Govt. degree college (A) Devarakonda, Nalgonda, Telangana
kotaiah930@gmail.com
https://doi.org/10.66483/jsp.2026.001.ch36

**సారాంశం**

తెలుగు భాషను ఈనాడు ఆంధ్రము తెలుగు తెనుగు అను పేర్లతో వ్యవహరిస్తున్నప్పటికీ ప్రాచీన ఆంధ్ర వాఙ్మయం లో ఆంధ్ర శబ్దంతో పాటు ఆంధ్ర శబ్దము తెలుగు, తెనుగు, తెలుఁగు, తెనుగు , అనే శబ్దాలు కూడా తెలుగు భాషా విషయంలో వ్యవహరించబడ్డాయి. తమిళుల విషయంలో తెలుగువారిని, తెలుగు భాషని బడగర్/వడగర్ బడగర్ నుండి తెలుగు భాష అని పేర్కొన్నారు. పోర్చుగీసు వారి పత్రాలలో తెలుగువారిని Jantoo గా పేర్కొనడం కనబడుతుంది. బడగర్ అనే మాటకు ఉత్తరాది వాళ్లు అని అర్థం.

ప్రాచీన సంస్కృత వాఙ్మయం లో త్రిలింగ దేశము, త్రిలింగ దేశ భాష లాంటి మాటలు కూడా కనబడతాయి. పాకృత వాఙ్మయం లో అంధో , అంధక , అంధ లాంటి శబ్దాలు తెలుగువారి విషయంలో, వారి భాష విషయంలో ఉపయోగించబడ్డాయి. తెలుగు/తెనుగు తెనుంగు/తెనుగు అనే మాటలు ఒకే మూలము నుంచే ఏర్పడ్డాయని ఇవి దేశ్యాలు అని భావిస్తున్నారు. ఈ శబ్దానికి కూడా మూల ద్రావిడ ఉత్పత్తి ఉండాలి ఉత్పత్తి ఉండాలి. కనుక ఈ శబ్దం దక్షిణ దిక్కున తెలియజేసే తేన్, అన్న మాట నుంచి ఏర్పడిన ‘తెనుంగు ‘అనే మాట వివిధ రూపాల్లోకి పరిణమించడం వలన ఏర్పడ్డాయని భావిస్తున్నారు.

తెనుంగు అనే మాటలోని పూర్ణ బిందువు ఖండబిందువుగా మారడం వల్ల తెలుగు ఏర్పడింది.

## 1 తెనుంగు, తెనుగు:

భాషాపరంగా నన్నయ వీటిని గ్రంథస్థం చేశాడు. తెలుగు ధ్వని పరిణామములు హ్రస్వము మీద పూర్వ బిందువుకు లోపంబు విభాషణగు. అను సూత్రాన్ని బట్టి తెనుంగు తెనుగు రూపాలు ఏర్పడ్డాయి నన్నయ భారతంలో తెనుం గుకు ఒక ప్రయోగం కనిపిస్తుంది.

సారమతిం గ వీంద్రులు ప్రసన్న కథా కలితాయుక్తి లో
నారసి మేలు నానితరు లక్షర రమ్యత నాగరింప నా
నారుచితార్థ సూక్తినిధి నన్నయభట్టు తెనుంగునన్ మహా
భారత సంహితా రచనా బంధురుడయ్యె జగద్ధితంబుగన్ అని నన్నయ బట్టు తెనుంగునన్ అనే పదాన్ని వాడాడు.
జనునుత కృష్ణ ద్వైపా
యనముని వృషబభాభిహిత మహాభారత బ
ద్ధ నిరూపితార్థ మేర్పడం
దెనుగుణ రచియింపు మధిక ధీయుక్తి మెయున్
నన్నెచోడుడు కుమార సంభవంలో తెనుంగు కు రెండు ప్రయోగాలున్నాయి.

నన్నయ, నన్నెచోడుడు తెనుంగు తెనుగు: రూపాలనే ప్రయోగించారు కానీ, తెలుగు తెలుంగు రూపాలను ప్రయోగించలేదు. నన్నె చోడుడే సరళముగా భావములు జాను దెనుగని నింపు పెంపుతో అనే పద్యంలో తెనుంగు శబ్దాన్ని ప్రయోగించాడు. పాల్కురికి సోమనాథుడు తెనుంగు తెలుంగు పదాలను భాషావాచిగా ప్రయోగించాడు. తిక్కన నిర్వచనోత్తర రామాయణంలో" తెలుగు కవిత్వం," తెలుగు బడి అనే మాటలను ప్రయోగించగా, భారతావతారికలో తెనుంగు భాష, తెనుగు భాష అనే మాటలను ప్రయోగించాడు.

మాతృభాష (తెలుగు భాష) పాట నేపథ్యం - వివరణ:

మా కళాశాలలో తెలుగు భాషా దినోత్సవ సందర్భంగా రాసిన పాట ఇది.

పల్లవి: నా జాతి తెలుగు రా నా భాష తెలుగు రా ..

తెలుగు వెలుగు రా తెల్లబోకురా ..

మధురమైన బాసర తెలుగు భాషరా ..

మమతా సమతను పెంచు తెలుగు భాషరా ..!

వివరణ: నా జాతి తెలుగు. నా భాష తెలుగు తెలుగు . భాష అంతరిస్తుందని దిగులు పడవద్దు తెలుగు భాషా వికాసం చెందుతుంది. మమతా సమతా భావనలు పెంచే మధురమైన తీయనైన భాష మన తెలుగు భాష.

1. చరణం స్వరపేటికనే దాటి నాద తంత్రులను మీటి

నరనరాన్ని కదిలించు నా తెలుగు అక్షరాలు ..

మల్లెల పరిమళాలు మధురమైన అక్షరాలు..

తేనెలలకు పలుకు నా జాతికి తెచ్చెను వెలుగు

వివరణ: తెలుగు అక్షరాలు స్వర పేటిక , నాద తంత్రులను తాకి, నరనరాన్ని కదిలించేవి మల్లెల పరిమళాల వంటివి మన తెలుగు అక్షరాలు. తేనె లొలికే వంటి మాటలు మన తెలుగు పదబంధాలు. అవి మన తెలుగు జాతికే వన్నె తెచ్చాయి.

2. చరణం: పాల్కురి సోమన పలుకుబళ్ళ లో ఇమిడి

పోతన రచనల్లో పొదిగి ఒదిగినాదిరా..

అన్నమయ్య కీర్తనలతో అమృతాన్ని అందించి

అల్లసాని జిగిబిగితొ హత్తుకున్న జాన రా

వివరణ: పాల్కురి సోమన పలుకుబళ్ళలో దాగి ఉన్నది. పోతన రచనల్లో పొదిగి ఉన్నది. అన్నమాచార్య కీర్తనలతో అమృతం లాగా మారి తెలుగు ప్రజలను భక్తి పారవశ్యుల్ని చేసింది. అల్లసాని వారి అల్లిక జిగిబిగి అంటారు. జిగి అంటే కాంతి బిగి అంటే పట్టుత్వం. అల్లసాని వారి తెలుగు పద్యాలు తెలుగు వారికి ప్రత్యేకమైనవి.

3. చరణం: వేమన పద్యాలతో విరజిమ్మిన నా తెలుగు

గురజాడ రచనలతో గుబాళించినదిరా ..

గిడుగు పిడుగు చుట్టిండు నవభాషకు నిర్మాణం

వ్యాకరణం రాసి సూరి భాషను బతికించిండు

వివరణ: వేమన పద్యాలతో వికసించినది నా తెలుగు భాష గురజాడ రచనలతో వ్యాప్తి చెందింది. గిడుగు పిడుగు గిడుగు రామ్మూర్తి పంతులు వచన భాషకు శ్రీకారం చుట్టాడు. పరవస్తు చిన్నయ సూరి వ్యాకరణం రాసి భాషకు జీవం పోశాడు.

4 చరణం: విశ్వనాథ కావ్యాల్లో సాంప్రదాయ సొబగు లద్ది.

కృష్ణశాస్త్రి భావాలు పలికించిన కోయిలరా...

కాళోజీ కవితలకు కమ్మటి రుచులు అందించి.

సినారే పాటలతో ప్రాణం పోసినాడు రా.

వివరణ: విశ్వనాథ సత్యనారాయణ గారు సాంప్రధాయ కవిత్వం రాసి తెలుగు భాషకు విలువను పెంచాడు. కృష్ణశాస్త్రి గారు తెలుగులో భావ కవిత్వంతో కావ్యాలు, గేయాలు రాశారు. కాళోజీ నారాయణరావు గారు తన కవితలతో తెలుగు భాషకు వన్నెతెచ్చి కీర్తి ప్రతిష్టలను అందుకున్నాడు. డాక్టర్ సింగిరెడ్డి నారాయణ రెడ్డి గారు చిత్రసీమలోనికి ప్రవేశించి ఎన్నో చిత్రాలకు అద్భుతమైన పాటలను అందించి తెలుగు బాణి లో పాటలు రాసి , తెలుగు భాషకు ఊపిరి పోశాడు. అంత గొప్ప భాష మన తెలుగు భాష. అందుకే మాతృభాష తల్లిపాల వంటిది పరభాష పోత పాల వంటిదన్నారు. కాబట్టి మన మాతృభాష తెలుగు భాషను మరవకూడదు.దానిని సంరక్షించుకుందాం .

# YOUR DISSERTATION DESERVES RECOGNITION, NOT A PLACE IN A STOREROOM

**Publish Your Dissertation as a Book through the Emerging Scholars Series**

Transform your thesis or dissertation into a professionally published scholarly work, boosting its academic visibility and impact.

**Benefits**

📚 ISBN Registration*
🆔 Crossref DOI Assignment
🟢 ORCID Integration
🎓 Google Scholar Discoverability
📈 Enhanced Citation Opportunities
🌍 Wider Academic Reach and Recognition
🔒 Long-Term Preservation and Accessibility

**Publication Options**

| Jnanasetu Repository | Jnanasetu Repository Publication with an ISBN |
|---|---|
| ✓ Crossref DOI Assignment<br>✓ Online Archiving and Preservation<br>✓ Academic Visibility<br>✓ Citations | ✓ ISBN Registration<br>✓ Crossref DOI Assignment<br>✓ Professional Book Publication<br>✓ Global Accessibility<br>✓ Academic Visibility<br>✓ Citations |

## Looking to Publish Research Articles?

Researchers and scholars may also submit manuscripts to **Jnanasetu Journals** for quality-focused scholarly publication.

✓ Peer-Reviewed Journals
✓ DOI Assignment
✓ Open Access Publishing
✓ Academic Visibility
✓ Timely Editorial Processing

**We Also Publish**

📖 Edited Books
📚 Scholarly Monographs
📝 Conference Proceedings
🔬 Academic Journals

**For more details:**

| | | |
|---|---|---|
| **Press** | jnanasetupress.com | support@jnanasetupress.com |
| **Repository** | jnanaseturepository.com | editor@jnanaseturepository.com |
| **Journals** | jnanasetujournals.com | editor@jnanasetujournals.com |